

రాజు ప్రమాదంలో ఉన్నాడు.

వెనక్కితగ్గ దానికి వీల్లేదు. ఒక్కడుగు ముందుకు వెయ్యొచ్చు. కాని, ఆ తరువాత పరిస్థితులు మరీ ప్రమాదకరంగా ఉంటాయి. కుడివేపుకు తప్పుకుందామా? ఊహూ—కుదరదు. ఎడమవేపు? అసలే వీల్లేదు.

వీటన్నిటికీ పరిష్కారం ఒకే ఒక్కటుంది. మంత్రిని అడ్డం పెయ్యాలి. అంటే—ఆపైన జరిగేదేమిటి? వేరుగా వచ్చి ఏనుగో, ఒకటి, రెండు—మూడు అంటూ గెంతుకొచ్చి మంత్రిమో—మంత్రిని తొక్కేస్తుంది.

మంత్రి పోతే ఎలా?

కాని,

మంత్రి పోకుంటే ఎలా? పోవాల్సిందే తప్పదు—

"మొత్తానికి వెయ్యనే వేశానయ్యా, అంటూ మంత్రిని రాజుకు అడ్డు వేశాడు రంగారావు

ప్రభుభక్తి, పరాయణతతో ప్రాణాలైనా అర్పించానన్న గర్వంతోనూ, ఏకనవాతికింక పాయుసడలేక పోతానే అన్న విచారంతోనూ, అదొక వింత భంగిమతో, నలుపు తెలుపుగళ్ళ యుద్ధ రంగం మంచి క్షణంలో మరుభూమి నంటి నే జామ్మాదికి నిష్క్రమించాడు నల్ల రంగు మంత్రి వర్యుడు.

మంత్రిగారిని తొలగించిన దర్పంతోడెంగు మని తలెత్తుకు చూస్తోంది తెల్లగుర్రం.

తెల్ల గుర్రం ఖాళీ చేసిన స్థలం చూసి, ఉలిక్కిపడ్డాడు రంగారావు. ఇంకేముంది? కొంప మునిగింది.

ఇప్పుడు తెల్ల శకటురాజుగార్ని "చెక్ అంటున్నది.

నిట్టూర్చి, నవ్వేడు రంగారావు. "ఆట పీదేనయ్యా బాబూ! , అన్నాడు.

రంగారావు మాట విని రమణయ్య నవ్వేశాడు—"ఇవాళ మీరేదో కొంచెం వరకుగా ఉన్నట్టున్నారు. అంతేగాని — , అని, ఆ మిగిలింది చిన్న నవ్వుతో పూర్తి చేశాడు.

రంగారావుతో ఆ మాట అనడం రమణయ్యకు ఈ రోజు కొత్త ఏమీ కాదు. రమణయ్య ఆమాట అనగా వినడం రంగారావుకూ కొత్త ఏమీ కాదు. వాళ్ళిద్దరి మధ్య ఆ ముక్కలూ, చిన్న నవ్వులూ ఇడవడం ఏడు సంవత్సరాలుగా దాదాపు ప్రతి రోజూ సాయంత్రము జరుగుతున్నదే. అయినా, ఆ మాట ఒకరు అంటూండడం, ఒకరు వింటూండడం ఇద్దరిలో ఎవ్వరికీ విసుగని అనిపించినట్టుంటా లేదు. రంగారావు ఏ రోజు కారోజు—ఆరోజే కరాకుగా ఉంటున్నట్టు— ఉంటున్నాడు. ఆ సంగతి తెలియ జేబుతూ ఎప్పటికప్పుడు రమణయ్య సమాధాన పరుస్తూనే ఉన్నాడు.

రమణయ్య ఆనవాయితీగా తనను సమాధాన పరిచాక, ఎప్పటిలా నవ్వాడు రంగారావు. "పొద్దు వాలా ఉంది. ఇంకో ఆట వేద్దామా? అన్నాడు.

అదీ ఆనవాయితీ మాటే!

రంగారావు ఆ మాట అంటూ ఉండగానే రమణయ్య చదరంగం బల్లమీద పావులు పిర్దం చేస్తున్నాడు.

ఈ పారి తను తెల్లపావులు తీసుకుని, వాటిని తన వేపు ఆమర్చు కుంటున్నాడు రంగారావు.

అంతలో కాంపౌండు దగ్గర ఏదో ఘర్షణ వినిపించింది.

ఏమిటా అని చూశాడు రంగారావు.

లోటుమాలి కోటయ్య—ఎవరో ఒక పిల్లవాణ్ణి, గేటు దాటి లోపలికి రానీకుండా అటకాలుస్తున్నాడు. ఆ పిల్లవాడి చేతిలో పెద్దఅట్ట ఒకటి ఉంది. వాడు దాంతో కోటయ్య నిలోధాలకు ప్రతిరోధాలిస్తూ, గేటు దాటిలోపలికి రావాలని ప్రయత్నిస్తున్నాడు.

"కోటయ్యా! ఏమిటది? , అని కేకేశాడు రంగారావు.

అయ్యగారి గద్దింపు విన్న కోటయ్య ఒక్క ఉదుటున కుర్రవాణ్ణి గేటు అవతలికి నెట్టేశాడు. క్షణంలో గేటు మూసేసి గొళ్ళెం పెట్టేశాడు. ఏరుగులాంటి నడకతో అయ్యగారున్న దగ్గరికి వచ్చి నిలబడి, వినయంగా చేతులు కట్టుకున్నాడు.

"ఎమ్రా అది, కోటయ్యా , — అన్నాడు రంగారావు.

"పోకిరి కుర్రోడు బాబూ — లోపలికి లోనుకొచ్చేస్తాడు—లాట్రీ టిక్కెట్లమ్ము తాన్నాబాబూ—లాట్రీ టిక్కెట్లు —

రంగారావు గంగల మని నవ్వేశాడు. "మన కెందుకురా లాట్రీ టిక్కెట్లు—కోటయ్యా? అన్నాడు, చేతికున్న నాలుగు ఉంగరాలూ సాయంత్రపు వెండలో ధగధగ లాడుతుండగా, తెల్ల ఏనుగుని మూలలో నవరిస్తూ.

"అందుకే బాబూ—తప్పు తగిలేశాను—మాయదారోడు—అరె— అడు మళ్లీవచ్చాడు బాబూ— , అంటూ గేటు దగ్గరికి పరుగెత్తాడు కోటయ్య.

ఇంతకు మునుపు కోటయ్య చేత తరిమివేయ బడిన కుర్రవాడు, అంతటతో వెళ్ళిపోలేదు. ఇంకా గేటు కవతల తారట్లాడుతూనే ఉన్నాడు. రంగారావు వేపుచూస్తూ బిగ్గరగా ఏమిటేమిటో అరుస్తున్నాడు—

"లాట్రీ టిక్కెట్స్—సార్ — లాట్రీ టిక్కెట్స్—అన్నీ స్టేట్ లాట్రీ టిక్కెట్ సార్—లాట్రీ టిక్కెట్స్—

కోటయ్య వెళ్ళి వాడితో మళ్ళీ ఘర్షణ ప్రారంభించాడు. కుర్రవాడు వదల్లేదు. ఒక వేపు కోటయ్యతో పెనుగులాడుతూనే, ఒక వేపు గొంతు చించుకుని దండెం చదువుతూనే తోటలోపలికి రావాలని శతథా ప్రయత్నిస్తున్నాడు.

రంగారావు చిన్నగా నవ్వుకున్నాడు. "లాటరీ టిక్కెట్లు—చూశావా రమణయ్యా? అన్నాడు.

రమణయ్యఅటేపే చూడ లేదు. నల్లపావుల్ని ఆటకు సిద్ధం చేశాడు. వెయ్య వలసిన ఎత్తుల్ని గురించి ఆలోచిస్తూ, "ఆ—ఆ—మీరు కానివ్వండి— , అన్నాడు.

కానివ్వ బోయాడు రంగారావు. అంతలో ఏదో ఆలోచన వచ్చినట్లు ఆగిపోయాడు. "నువ్వెప్పుడైనా లాటరీ టిక్కెట్లు కొన్నావా రమణయ్యా?— , అని అడిగాడు.

"అబ్బే—లేదండి—

"ఇప్పుడు కొంటావా?—పోనీ ఒకటి కొని చూడు:—

"ఏమి టండి—

ఇంత సేపూ రంగారావు మాటలు రమణయ్య వినలేదు. ఇప్పుడు రమణయ్య మాట రంగారావు వినిపించుకోలేదు— "కోటయ్యా! ఒరే కోటయ్యా!—ఆ కుర్రాణ్ణిలా రమ్మను , అని కేకేశాడు.

కేక విన్న కోటయ్య, తన చెవుల్ని తాను నమ్మలేనట్టు చూశాడు—"వీణ్ణా బాబూ—లోపలికి పంపించ మంటారా? —,అన్నాడు.

"ఆ—వాణ్ణి—పంపించు లోపలికి— , అన్నాడు రంగారావు.

ఒటమిని అంగీకరించాడు కోటయ్య. పట్టు సడలించాడు—"ఒరే నన్నాసీ—పారా లోపలికి అన్నాడు. కోటయ్య మాట ముగిసే లోపలే రిపోవ్వున బాణంలా లోపలికి దూసుకొచ్చాడు కుర్రాడు—"లాట్రీ టిక్కెట్సార్—లాట్రీ టిక్కెట్స్...అన్నీస్టేట్స్టిక్కెట్లున్నాయిసార్ ఆంధ్రా,హర్యానా,మద్రాస్,మధ్యప్రదేశ్,కేరళ, పంజాబ్, బీహార్— , కుర్రాడు గడగడమని చదివేస్తున్నాడు తలఊగిస్తూ, కళ్ళుమూస్తూ తెరుస్తూ, గళగ్రాహిగా మాట్లాడేస్తున్నాడు. పొయినెల్ల వాడి దగ్గర పంజాబ్ టిక్కెట్ కొన్న వాడికి పదివేలరూపాయలు వచ్చాయట. అంత క్రితం తను అమ్మిన మధ్య ప్రదేశ్ టిక్కెట్టు కి 'నూ'రూపాయల 'కన్సోలేషన్ ప్రయిజొచ్చిందట. ఇలా చెప్పుకు పోతూనేఉన్నాడు కుర్రాడు. తన దగ్గరున్న న్యూస్‌పేపర్ కత్తిరింపుల్లో లాటరీఫలితాల నంబర్లు మధ్యమధ్య బుజాపులుగా చూపిస్తున్నాడు.

"ఏ టిక్కెట్ తీసుకుంటావు రమణయ్య? అన్నాడు రంగారావు.

అసలు సంగతి అప్పుడే తెలిసొచ్చింది రమణయ్యకు—"వేనా?—టిక్కెట్టా—

అబ్బే—లాటరీ టిక్కెట్లు నాకెందుకండీ— , అన్నాడు.

"ఉత్తినే—సరదాకే—తీసుకోవయ్యా , అన్నాడు రంగారావు.

"అబ్బే వద్దండీ—నాకు ఆటవంటి ఆశతేం లేవు— ఏదో ఇలా బ్రతికి పోతున్నాను బ్రతక నివ్వండి—

"నేను బ్రతకనిచ్చేదేమిటి? — నువ్వు బ్రతికే దేమిటి— లోకంలో ఎవరి బ్రతుకులు వాళ్ళు ఎలాగోలాగ బ్రతికేస్తున్నారు. ఏమో—ఎవరి అదృష్టం ఎలా ఉంటుందో ఎవరు చూసొచ్చారు?—చెప్పవయ్యా తొంద రగా—ఏ టిక్కెట్టు తీసుకుంటావు:—

"అబ్బే— నేనసలు ఏ టిక్కెట్టూ తీసుకోనండీ—అదీగాక—నాదగ్గిరిప్పుడు—ఇప్పుడు —డబ్బుకూడా లేదు —, అసలు విషయం బయట పెడుతూన్నట్టు అన్నాడు రమణయ్య.

ఆ మాటవిని క్షణం ఆగాడు రంగారావు. ఆ తరువాత నిదానంగా ఒక్క నవ్వునవ్వాడు. "దానిదేముంది లేవయ్యా—నీకోసం ఒక రూపాయి ఖర్చు పెడితే నేనేమైనా పేదవాణ్ణయిపోతానా? —, అన్నాడు.

రమణయ్య రంగారావు వేపు ఆశ్చర్యంగా చూశాడు. ఏడేండ్ల సహవాసంలో వాళ్ళిద్దరి మధ్యా ఇలాంటి నవ్వులేం ఎప్పుడూ రాలేదు. అసలు రమణయ్యకు తన పేదరికాన్ని రంగారావు ముందు చెప్పుకోవలసిన అవసరమూ రాలేదు. ఆ సంగతి జ్ఞాపకం చెయ్యవలసిన అవసరం రంగారావుకూ కలగ లేదు. రంగారావు అన్న మాట విని క్షణం సేపు ఏమీ మాట్లాడ లేదు రమణయ్య. ఆ తరువాత తనూ నవ్వేశాడు—,'ఆ—ఎందుకు లెండి—నాకు ఈ లాటరీలూ—వీటితో నమ్మకం లేదు:—

"నాకూ మామూలుగా అట్టేనమ్మకం లేదు. కాని, చూశావుటయ్యా—ఈ రోజుం దుకో విచిత్రంగా ఈ బుద్ధి పుట్టింది. ఏమో—ఒక్క ముహూర్త బలం ఒక్కోసారి ఉంటుంది. ఇప్పుడు నేనొక టిక్కెట్టు తీసుకుంటాను—నువ్వూ ఒక టిక్కెట్టు తీసుకో. ఉట్టినే—సరదాకే తీసుకుందాం — ఒకవేళ టిక్కెట్టు వీడగ్గరే ఉండవి...ఇదేదో నిజ మన్నానో గుర్తుందా? అలాగే జరిగితే అయ్య మన్నాను—నాకు లాటరీ లక్షరూపాయలు వచ్చినా—కాని, మళ్ళీ వాళ్ళ రోజుకి ఏమిస్తి, టిక్కెట్టు ఎందుకు కొన్నావోయ్—నిన్ను చూసి—ఏదో ఉబ్బులో చాలా లక్షరూపాయలు వచ్చినట్టుంటుంది—ఏమో — అదృష్టం కూడా కలిసొస్తుందేమోనని — అందుకని కొన్నాను రమణయ్యా—ఆ సాయంత్రం నువ్వు నాతో లేకపోతే, నీకోసమని కాకపోతే, నేను టిక్కెట్టు కొని ఉండేవాణ్ణే కాను—"

రంగారావు మాటలు విని రమణయ్యనవ్వాడు. "కాని, నా మాట కూడా వినండి. మొదటి సంగతి, నాకు లాటర్లో నమ్మకం లేదనీ, నేను టిక్కెట్టు కొనబనీ మీకు చెప్పాను. నా దగ్గర అప్పుడు డబ్బుకూడా లేదు— ఆ సంగతి మీకు చెప్పాను—మీరేమన్నారు? మీ సరదా కోసం, మీ 'ముచ్చట' కోసం, నన్ను కూడా ఒక టిక్కెట్టు—తీసుకోమన్నారు. నేను టిక్కెట్టు—'తీసుకున్నాను'—కాని, కొనలేదు. కొన్నది మీరు. మీ సరదా కోసం, మీ ముచ్చట కోసం, అప్పుడు మీరు రెండు రూపాయలు ఖర్చు పెట్టారు— ఆ ఖర్చుకు ఇప్పుడు లాభం వచ్చింది. ఈ లాభం న్యాయంగా మీది—"

రంగారావు రమణయ్య వేపు నిశితంగా చూశాడు. "నువ్వెక్కడి మనిషివయ్యాబాబూ! అసలు టిక్కెట్టు కట్టలోంచి టిక్కెట్టు బయటికి లాగిందే నువ్వు—అది నీ పాన్నవాసి, అదృష్టం కూడా నీదే—కాకుంటే చూడు ఇంతకీ నువ్వు లాగిన టిక్కెట్టు గాలిగిరి—మారి, నా చేతి కొచ్చింది— నా టిక్కెట్టు నీచేతి కొచ్చింది! అదృష్టం నాదైతే టిక్కెట్టు అలా ఎందుకు మారి ఉంటాయి? ఎవరి టిక్కెట్లు వాళ్ళ దగ్గరే ఉండిఉంటే, అప్పుడు లక్షరూపాయలు నాకే వచ్చేవేమో—మీకా— నేను అదృష్టవంతుణ్ణి కాను కాబట్టే— ప్రైజులు ఈ నంబరుకొక్కటే దేవి నంబరుకో వచ్చి ఉండేదేమో!—నంబరు నీది— కాబట్టే ప్రైజు నీది—నువ్వదృష్టవంతుడివి—"

అడ్డు తగిలాడు రమణయ్య—"అదంతా నాకు తెలీదు. మీరుంచుకొమ్మంటే ఈ టికెట్ నా దగ్గరుంచుకున్నాను. 'అంతేగాని, దాన్ని గురించి నాకింకేమీ తెలీదు. అదినాదికాదు. దాన్ని నేను డబ్బిచ్చి కొనను కూడా లేదు—"

క్షణం ఆలోచించి, ఏదో స్ఫురించినట్టు అన్నాడు రంగారావు—"అయితేనే — ఇప్పుడొక రూపాయిచ్చి—టిక్కెట్టు తీసుకుపో—"

"అదెలా వీలవుతుంది? మీరు కొన్నప్పుడు ఆ టిక్కెట్టు వెల ఒక్కరూపాయే కావచ్చు— కాని, ప్రస్తుతం దాని విలువ లక్షరూపాయలు"

తలపట్టు కున్నాడు రంగారావు. "పెద్ద చిక్కే తెచ్చి పెట్టావ్ రమణయ్యా!—సరే— ఇంతకీ నువ్వనేదేమిటి?

"నేనేమీ అనడం లేదు—అంతా మీరే అంటున్నారు—ఇదుగో—టిక్కెట్టు మీది— మీరు తీసుకోండి—

"నేను తీసుకోను—అదివాది కాదు—"

"వాది అంతకంటే కాదు. నేను అసలే తీసుకోను— ఇదిగో—ఇక్కడ పెట్టేస్తున్నా మీరు తీసుకున్నా తీసుకోక పోయినా అది మీదే—"

"రమణయ్యా! —నా మాట విను—"

"కష్టపెంకండి—ఇప్పటికే ఆలస్యమైంది. వేరొకా భోజనం చెయ్య లేదు. ఆఫీసుకి వెళ్ళాలి—సాయంత్రం కలుస్తాను—"

వెళ్ళిపోయాడు రమణయ్య.

నిశ్చేష్టుడై ఉండిపోయాడు రంగారావు.

అర్ధరాత్రి కదాటింది.

నిద్ర పట్టలేదు రంగారావుకు.

గదిలో ఉండబుద్ధికాక, వేడివెచ్చెక్కి డాబామీదికు వెళ్ళారు.

పిట్ట గోడ దగ్గరకెళ్ళి కూచుని , ఆలోచనలో పడ్డాడు.

ఎదురుగా కనిపిస్తున్నది రమణయ్య ఇల్లు. వీధిలోకి చూస్తూ కాంపౌండు గేటు, కొంచెం లోపలగా చిన్న పెంకుటిల్లు. ఇంట్లో ఏదో గ్రుడ్డి దీపం వెలుగుతున్నట్టుంది. తెరిచిన కిటికీలోంచి వెల్తురు మసక మసగ్గా కనిపిస్తోంది. రంగారావున్న చోటునుంచి చూస్తుంటే, దూరంగా క్రిందన, మసక వెన్నెల వెల్తురులో—కొయ్యబొమ్మరిల్లులా, ఆ ఇల్లు వింతగా ఆకుపిస్తోంది.

ఇల్లు—రమణయ్య ఇల్లు! !

రమణయ్య పేదవాడు—నిజమే !

కాని, అతని గుణం?

తలచుకుంటూ ఉంటే ఆశ్చర్యంగా ఉంది రంగారావుకు.

పిరికి మోకాలొడ్డేవారుంటారా.

రమణయ్యను ఎలా అర్థం చేసుకోవాలి? ?

ఆతనొక నీతిమంతుడే అనుకోవాలా. ఒక స్వార్థత్యాగి అనుకోవాలా. లౌకిక సంపదల గురించి తల పోయని ఒక సాధువనుకోవాలా?

ఉన్న దానితో తృప్తి పడేవాడా?

అదృష్టం వరించి వచ్చినా, ఆత్మగౌరవానికి భంగం కలుగుతుందేమోనని, అదృష్టాన్నే నిరాకరించేవాడనుకోవాలా?

ఏమనుకోవాలతణ్ణి గురించి?

మనుష్యుల్లో ఇంతటి కాంక్షారహితులుంటారా?మనుష్యుల్లో ఇంత—ఇంత—మంచి వాళ్ళుంటారా? లక్షరూపాయలు!—ఒక లక్షరూపాయలు! !—వస్తూంటే వద్దనేశాడే!

సాయంత్రం మళ్ళీ తను ఎంతగా చెప్పి చూశాడతనికి?

వినందే!

మళ్ళీ అదే మాట—

" ఆ టిక్కెటు నాదికాదు—ఆ డబ్బు నాదికాదు—"

మనః పూర్వకంగానే చెప్పాడు అతను ఆ మాట. తపకు తెలుసు, రమణయ్య అన చెప్పాడు మనః పూర్వకంగా తన్న మాట్లాడ లేదు.

రంగారావుకు అనుకోకుండా నవ్వువచ్చింది.

తను?

తను మాత్రం? ?

తనలో ఏ కపటమూ లేదే—

తనకేం—ప్రతిసంవత్సరమూ కొన్నివేల రూపాయల ఇన్‌కమ్‌టాక్స్ కడుతున్నాడు.

అదేమిటో, తనకిప్పుడింక డబ్బు మీద మమత లేదు.

ఆందునా—లాటరీ డబ్బు మీద —

ఆందునా—అది తన టిక్కెట్టు కాదు—తన టిక్కెట్టే అయితే, లక్షరూపాయలు తను ఎగిరి గంతేసి తీసుకునేవాడేమో —

ఇప్పుడైనా తను ఏ ఆశ్చర్యతమూలేకుండా తీసుకోవచ్చు. కాని, అంతరాత్మ ఒప్పుకోదు.

ఆ టిక్కెట్టు రమణయ్యదని మొదట తను అనుకున్నాడే. ఇక అది రమణయ్యదే!

ఆ అర్థరాత్రి ఆరోజే ఊరి ప్రజాణ అన నంబరుకో వచ్చి ఉండేది కదా! ?—

కాని, ఏమిటీ రమణయ్య దోరణి?

ఎంత చెప్పినా వినడే!

లక్షరూపాయలంటే అతని జీవితం ఎంత బాగు తయ్యేదో! ! మూడు వెంట్లో తనపెంకుటింటి స్థానంలో చక్కటి బంగళా కట్టుకో లేదూ?—తః పెంకుటింటి స్థానంలో — పెంకు టింటి స్థానంలో—

పెంకుటింటి వేపు చూస్తున్న రంగారావు టక్కున ఆగిపోయాడు. కళ్ళుకుంగిచుకుని ఇంకా నిశితంగా పెంకుటింటి వేపు చూశాడు.

ఇంట్లోంచి ఎవరో బయటికి వచ్చారు. ఎవరా—అనుకున్నాడు రంగారావు. రమణయ్యే మోననుకున్నాడు—ఊహూ— రమణయ్యకాదు —రమణయ్య కొడుకు—సూర్యం!

అర్ధరాత్రివేళ, ఇల్లు వదిలి ఎందు కొచ్చాడబాబీ—అనుకున్నాడు రంగారావు.

మరో రెండు నిమిషాల్లో—రంగారావులో ఉత్కంఠత మరింత ఎక్కువైంది.

క్షణం సేపు రంగారావు ఇంటి ప్రహరీ దగ్గర తచ్చాడాడు సూర్యం. చటుక్కున గోడ మీది కెక్కాడు. మరుసటి క్షణంలో అతను రంగారావు లోటలో ఉన్నాడు—

రంగారావు ఆశ్చర్య పోయాడు.

అతని కనుబొమ్మల మధ్య ముడి బడ్డాయి—

ఎందు కొచ్చాడు సూర్యం—అర్ధరాత్రి—గోడదూకి—ఎందు కొచ్చాడు —

దొంగ తనానికా?—

గోడను చాలా అవలీలగా దూకేశాడే — రోజూ ఆపని అలవాటే అయినట్టు—

వెంటనే కోటయ్యను కెయ్యాలని గొంతు పెగులుక్కో బోయాడు రంగారావు. అంతలో ఏదో ఆలోచన వచ్చి, కేకెయ్యడం మానుకున్నాడు.

పెద ప్రక్కన నీడలలో నక్కి, సూర్యం చర్యలను గమనించ సాగాడు రంగారావు.

తోటలోకి ఇంకా కొంత దూరం, నీడలా నడిచి వచ్చాడుసూర్యం చెట్ల నీడల్లోనక్కుతూ చెట్లు కదలకుండా,జాగ్రత్తగా వంగినడుస్తూ, బాదం చెట్టు దగ్గరికి వెళ్ళాడు. అక్కడ మొక్కలు గుబురుగా ఉన్నాయి. గుబురు మధ్య సూర్యం తల మాత్రం కనిపిస్తోంది. అతను తలత్రిప్పి రంగారావింటి వేపు చూస్తున్నాడు—

రంగారావు కేమీ అంతు బట్టు లేదు. సూర్యం ప్రవర్తన అతనికి అర్థం కాలేదు. అతను అక్కడికి ఎందుకు వచ్చి నట్టు?

ఎందుకు?

ఎందుకు? ఎందుకు? ?

మరుసటి నిమిషంలో సమాధానం తెలిసి పోయింది రంగారావుకు.

తన ఇంటి వేపునుంచి ఒక మనిషిఆకారం, మెల్లగా, సద్దులేకుండా—సూర్యం వేపు నడిచి పోయింది.

ఎవరది?

ఆ ఆకారం సూర్యం దగ్గరికెల్లా వచ్చేసరికి చెట్ల గుబుర్ల మధ్య రెండు తలలు మాత్రం కనిపిస్తున్నాయి.

ఎవరది?

సూర్యం ఆ మనిషిచుట్టూ, చేతులువేశాడు.

రంగారావు మెదడులో మెరవు కొట్టినట్లయింది.

క్షణం గడిచింది—చెట్ల గుబురుల మధ్య తలలు కనిపించలేదు—అందుకు మారుగా, రెండు చెట్లు చిన్నగా తలలూగిస్తున్నాయి.

రంగారావు తన కళ్ళను తనే నమ్మలేక పోయాడు.

అతని గుండె దడదడ లాడింది—

సూర్యాన్ని కలుసుకున్న దెవరు?

తనకూతురు, చిన్నకూతురు—రాధ! !

'ఆ తరువాత—ఇదుగో—ఇలా జరిగింది—

"సరే— ''

"కాని, నువ్వు నాకో సాయం చెయ్యాలి"

"ఏమిటి—చెప్పండి— ''

"ఆశ్చర్యపోకుండా వినడం— నా పెద్దకూతుళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేశాను. చిన్నమ్మాయికి పెళ్ళి చెయ్యాలి—అక్షరూపాయలు కట్నం ఇస్తాను— నువ్వేదైనా నమ్మండం చూసి పెట్టాలి—

"నేనా—నమ్మండమా?—

"వో....వోహో—ఔను కదూ—నాలాగే నీకూ వయసు మళ్ళింది. నువ్వూ నమ్మండాలు చూడలేవు—అంటే ఒక పని చెయ్యి—మా రాధను మీ ఇంటి కోడలుగా చేసుకో—ఆడుగో ఆ గదిలోంచి అంతా వింటున్నాడు నీ కొడుకు! —నాయనా సూర్యం. ఇటు రావయ్యా—

సూర్యం వచ్చాడు. భయపడ్డాడు—

"పిలిచారాండీ?—", అన్నాడు.

రంగారావు నవ్వాడు.

"చూడూ—నువ్వు మగపుట్టుకపుట్టావు —కాని, ఇదేపని? అవతలి గదిలోంచి ఇక్కడి మాటలు వినడం—తికటి ప్రొద్దున గోడ దూకడం—"

సూర్యం తెల్లబోయాడు. పతికిపోయాడు.

ఆ మాటలు అర్థం కాక రమణయ్య వాళ్ళిద్దరి వేపూ చూస్తూండి పోయాడు.

రంగారావు సూర్యం భుజం తట్టాడు—

"కూతురా, కూతురికి తగ్గ అల్లుడే దొరికారు నాకు—

మీరు బలహీనముగా వున్నప్పుడు, మీకు దగ్గు జలుబులు వదిలేటట్లు కనిపించదు

దీనికి పరిహార మేమిటంటే, దగ్గు జలుబులను ఎదుర్కొనేటప్పుడే, శరీరపు రోగనిరోధక శక్తిని పెంపొందించాలి ఎర్ర లేబుల్ కల వాటర్‌బరీస్ కాంపౌండ్ మాత్రమే ఈ రెండు పనులను ఒకే సమయములో చేయగలదు అది దగ్గు జలుబులకు ఉపశమనము కలిగిస్తుంది మరియు బలహీనతను పోగొట్టి శక్తిని పెంపొందించును ఇప్పుడు 2 సైజులలో లభిస్తోంది.

శక్తి, ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు...

వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎర్ర లేబుల్

అత్యంత పక్షపాతమైన జలుబుల ఔషధి

వార్నర్-లాంబెర్ట్ వారి తత్కృష్టమైన కషాయి



WH-3038

గెలవండి రూ.5,000



అందరికి ఉచితము! అందరూ చేరవచ్చు!

పాల్గొనండి

HERCULES MADE IN INDIA

హెర్క్యులిస్ 'విశిష్టలక్షణాలు' పోటీ

త్వరపడండి! ముగింపు తేదీ: డిసెంబర్ 31, 1972

మొదటి బహుమానము రూ. 5,000
రెండవ బహుమానము రూ. 3,000
మూడవ బహుమానము రూ. 2,000
50 కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రత్యేకమైన హెర్క్యులిస్ బైసికిల్

మీ దగ్గర వున్న టిల సైకిల్పు డీలరువద్దనుండి నిబంధనల వివరాలతో మీ ఎంట్రీ ఫారములను తెచ్చుకోవచ్చు.

హెర్క్యులిస్ ఒక్క సైకిలే కాదు - ఇది జీవితశాలపు నేస్తము

TIC/H/7267A